

# TATA CODE OF CONDUCT
## 2015

# స్ఫూర్తిదాయక నాయకత్వం

వ్యవస్థాపకులు జంషెట్‌జీ టాటా దార్శనికత నాయకత్వాన్ని కొనసాగిస్తూ గడిచిన 100 సంవత్సరాలుగా టాటా

గ్రూప్‌ను దూరదృష్టి కలిగిన వారు ముందుకు నడిపిస్తున్నారు.

వ్యాపారాభివృద్ధితో సమానంగా సమాజహితం గొప్పగా ఉండాలని ఆకాంక్షించే దార్శనికత

వ్యాపారాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించేందుకు కీలకమైన సామాజిక చర్యలను ఆచరణలో పెట్టడం దార్శనికత

దార్శనికత అంటే ఒక బృందంలో బలమైన సామాజిక వివేచన కలిగించేది



“ఇతరుల కంటే మేము అధిక నిస్వార్థపరులమని, ఎక్కువ ఉదార స్వభావం కలిగిన వారమని లేదా గొప్ప పరోపకారులమని మేము చెప్పుకోము.  వాటాదారులను ప్రయోజనాలను మావిగా పరిగణించి, మా ఉద్యోగుల ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని మేము సరళమైన, గొప్ప వ్యాపారాల సిద్ధాంతాలతో మేము ముందడుగులు వేశామని అనుకుంటున్నాం. అదే మా విజయానిక్ కచ్చితమైన పునాది.

**జంషెట్జీ టాటా**

**టాటా గ్రూప్ వ్యవస్థాపకుడు**

**చైర్మన్ (1868-1904)**

# విషయసూచిక

**ముందుమాట.....................................................................................3**

A. మా విలువలు.....................................................................................4

B. ఈ కోడ్ పరిధి, ప్రయోజనం.....................................................................5

C. మా ప్రధాన సూత్రాలు.............................................................................7

D. మా ఉద్యోగులు.....................................................................................9

E. మా కస్టమర్లు.......................................................................................18

F. మన సమాజాలు, పర్యావరణం...............................................................21

G. మా విలువల భాగస్వాములు...................................................................23

H. మా ఆర్థిక వాటాదారులు.........................................................................25

I. ప్రభుత్వాలు..........................................................................................27

J. మా గ్రూప్ కంపెనీలు..............................................................................29

**ఆందోళనలు తెలియజేయడం.........................................................................30**

**జవాబుదారీతనం.....................................................................................31**

**అక్నాలెడ్జ్‌మెంట్ షీట్.................................................................................33**

## ముందుమాట

వ్యవస్థాపకులు నిర్దేశించిన విలువలకు గడిచిన 150 ఏళ్లుగా టాటా కంపెనీలు స్థిరంగా కట్టుబడి ఉన్నాయి. టాటా ప్రవర్తనా నియమావళికి తొలుత రూపకల్పన చేసింది శ్రీ రతన్ టాటా. గ్రూపునకు మార్గదర్శనం చేసే విలువలు, ఆలోచనలు, మా కంపెనీలు వ్యవహరించాల్సిన తీరుతో పాటు వ్యాపారానికి సంబంధించిన మన సహోద్యోగులతో వ్యవహరించే తీరును అది తెలియజేస్తుంది. మన ఒక వ్యక్తిగా నిలిచేందుకు నేడు ఈ నియమావళి ఒక పునాదిగా నిలవడమే కాదు కీలక టాటా విలువలకు నాయకత్వ నిబద్ధతకు తార్కాణంగా నిలుస్తోంది.

మన ప్రతీ వాటాదారుల పట్ల, మనం కార్యకలాపాలు సాగించే మన సమాజాల పట్ల మనకుండే నిబద్ధతను టాటా ప్రవర్తనా నియమావళి తేటతెల్లం చేస్తుంది. అంతే కాదు వ్యాపార కార్యకలాపాల్లో సంశయం ఏర్పడి మనలను నైతికత అనే నాలుగు రోడ్లు కూడలిలో నిలబెట్టినప్పుడు అది మనకు కాంతిరేఖగా నిలుస్తుంది. కాలంతో పాటు సమకాలీనంగా నిలిచేందుకు, చట్టాలు, నిబంధనలకు తగిన రీతిలో ఉండేటట్టు దీనికి ఎప్పటికప్పుడు మార్చడం జరుగుతోంది. కాని, అందులోని కీలక విషయాలు మాత్రం ఎప్పటికీ మార్పులు లేకుండా ఉంటాయి.

మన సమున్నత ఖ్యాతి, వ్యాపార సంస్థగా విజయాలకు కారణం మన ఉద్యోగులు, డైరెక్టర్లు, భాగస్వాముల అచంచల నిబద్ధత, నియమావళిలో పొందుపరిచిన ముఖ్య విలువలు, సిద్ధాంతాలకు లోబడి ఉండటమే. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మా వ్యాపార ప్రయోజనాలను నడిపించేందు చట్టాలు, నిబంధనలను టాటా సహచరులు, టాటా కంపెనీలు అనుసరించడమే కాదు, గొప్ప గౌరవానికి దారి తీసేలా నైతిక ప్రవర్తనలో మనం కొత్త ప్రమాణాలు నెలకొల్పడాన్ని కొనసాగిస్తూ ఇతరులు దాన్ని అనుకరించేలా ప్రేరణగా నిలవాలి.

ఎన్. చంద్రశేఖరన్

21 ఫిబ్రవరి, 2017



## A. మా విలువు

టాటా అంటే ఎల్లప్పుడూ విలువలతో నడిచేది. మన వ్యాపార కార్యకలాపాల నిర్వహణకు ఆధారంగా నిలిచే ఐదు ప్రధాన విలువలు:



**నిజాయితీ**

మన ప్రవర్తనలో న్యాయంగా, నిజాయితీగా, పారదర్శకంగా, నైతికతతో ఉంటాము; మనం చేసే ప్రతి పని ప్రజల పరీక్షలకు తట్టుకొని నిలబడాలి.

**బాధ్యత**

ప్రజల నుంచి ఏం తీసుకుంటున్నామో అంతకు అనేక రెట్లు మళ్లీ వారికి చేరేలా మన వ్యాపారాల్లో మనం పర్యావరణ, సామాజిక సిద్ధాంతాలు ఏకీకృతం చేస్తాము.

**ప్రతిభ**

ప్రతిభను సదా ప్రోత్సహిస్తూ అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు సాధించేందుకు సర్వదా అభిరుచి కలిగి ఉంటాము

**ఐక్యత**

నమ్మకం, పరస్పర గౌరవం ఆదారంగా నిరంతరం నేర్చుకునేందుకు, సంరక్షణ, సహకరించుకునే సంబందాల నిర్మాణం కోసం మేము ప్రజలు, భాగస్వాములపై పెట్టుబడులు

**మార్గదర్శకత్వం**

వినియోగదారుల లోతైన అంతర్దృష్టి ఉపయోగించి వినూత్న పరిష్కారాలు అభివృద్ధిపరిచేందుకు ధైర్యంగా సవాళ్లు స్వీకరిస్తూ సాహసోపేతంగా, దృఢంగా ఉంటాం.

ఈ సార్వజనీన విలువలు టాటా ప్రవర్తన నియమావళికి పునాదులుగా నిలుస్తాయి. ప్రతి టాటా కంపెనీ విలువ వ్యవస్థలో ఇవి వ్యక్తమవుతాయి.

## B. ప్రవర్తనా నియమావళి పరిధి, ప్రయోజనం

1. వీరితో ఎలా ప్రవర్తించాలో ఈ నియమావళి తెలియజేస్తుంది.

- మన ఉద్యోగులు, లేదా మనతో కలిసి పనిచేసేవాళ్లు.
- మన వినియోగదారులు
- మనం కార్యకలాపాలు నిర్వహించే సమాజాలు, పర్యావరణాలు
- మన విలువల వ్యవస్థ భాగస్వాములు సహా సరఫరాదారులు, సర్వీస్ ప్రొవైడర్లు, పంపిణీదారులు, సేల్స్ రిప్రజెంటివ్స్, కాంట్రాక్టర్లు, ఛానెల్ భాగస్వాములు, కన్సల్టెంట్లు, మధ్యవర్తులు, ఏజెంట్లు.
- మన జాయింట్ వెంచర్ భాగస్వాములు లేదా ఇతర వ్యాపార అసోసియేట్లు
- మన ఆర్థిక వాటాదారులు
- మనం, మన గ్రూపు కంపెనీలు కార్యకలాపాలు నిర్వహించే దేశాల్లోని ప్రభుత్వాలు

2. ఈ కోడ్‌లో మేము, మనం అంటే మన కంపెనీ, మన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, ఆఫీసర్లు, ఉద్యోగులు, మనం కోసం పనిచేస్తున్నవారు, సందర్భాన్ని బట్టి ఉంటుంది.

3. ఈ నియమావళిలో పేర్కొన్న మన గ్రూప్ కంపెనీలు ఈ కోడ్‌ను వర్తింపజేసే టాటా సన్స్ కంపెనీలు /లేదా టాటా సన్స్ ఎవరికైతే ఈ నియమావళి జారీ చేశారో వారని అర్థం.

4. మనతో పనిచేసేవారు ఎలా ఉండాలో ఈ కోడ్ నిర్దేశిస్తుంది. మేము చేసే ప్రతీ పని కూడా ఈ నియమావళికి లోబడి ఉంటుంది కాబట్టి మనతో వ్యవహరించేవారు కూడా దీన్ని తెలుసుకొని ఉండాలని ఆశిస్తున్నాం. అలాగే దానికి అనుగుణంగా వ్యవహరించాలని కోరుకుంటున్నాం.

**గుర్తుంచుకోండి..**

అంకితభావంతో ఈ నియమావళిలో పొందుపరిచిన విలువలు, సిద్ధాంతాలకు కట్టుబడి మన ప్రతిష్ఠ, మా బ్రాండ్ వాటాను మనం కాపాడుకోవాలి. అలా చేయడం ద్వారా మన ప్రత్యేక సంస్కృతి, గుర్తింపును బలోపేతం చేయగలం.

# మా ప్రధాన సూత్రాలు



"కార్పొరేట్ సంస్థలు కేవలం తమ యజమానుల ప్రయోజనాల కోసం మాత్రమే పాటుపడకుండా తమ ఉద్యోగులు, వారి ఉత్పత్తులు వినియోగించే వినియోగదారులు, స్థానిక సమాజం, చివరగా మొత్తంగా దేశ ప్రయోజనాలకు అనుగుణంగా అప్పుడు, ఎప్పుడూ, నేడు మరి ముఖ్యంగా ఉండాలన్నది టాటా మేనేజ్‌మెంట్ సిద్ధాంతం."

**జె.ఆర్.డి. టాటా**

చైర్మన్, టాటా సన్స్ (1938-1991)

## C. మా ప్రధాన సూత్రాలు

1. అత్యున్నత నీతి, అత్యున్నత నీతి, నైతిక ప్రమాణాలకు అనుగుణంగా మా వ్యాపారాలను నిర్వహించడానికి మేము కట్టుబడి ఉన్నాము. లంచం లేదా అవినీతిని మేము ఏ రూపంలోనూ సహించము. ఈ నిబద్ధత మేము చేసే ప్రతి పనిలోనూ కనిపిస్తుంది.
2. మేము మంచి కార్పొరేట్ పౌరసత్వానికి కట్టుబడి ఉన్నాము. మేము కార్యకలాపాలు నిర్వహించే ప్రాంతాల్లోని సమాజాలకు ప్రయోజనం చేకూర్చే సామాజిక అభివృద్ధి పనులు మా వ్యాపారంలో అంతర్భాగంగా ఉంటాయి.
3. మేము కార్యకలాపాలు నిర్వహించే దేశాలు, ప్రదేశాల్లోని సమాజాల సంస్కృతి, నియమాలు, వారసత్వాన్ని గౌరవిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని మేము కోరుకుంటున్నాము. మేము కార్యకలాపాలు నిర్వహించే ప్రాంతాల్లోని సమాజాల విస్తృత ప్రయోజనాలకు హానికరంగా ఉండే పనులు లేదా కార్యకలాపాలకు మేము దూరంగా ఉండేందుకు ప్రయత్నిస్తాము.
4. వాణిజ్య ప్రయోజనాల సాధనలో భద్రతపరంగా మేము రాజీపడము. మా ఉద్యోగులు, మాతో పనిచేసే వారందరికీ సురక్షితమైన, ఆరోగ్యకరమైన స్వచ్ఛమైన పని వాతావరణం కల్పించేందుకు మేము కృషి చేస్తాము.
5. మా కంపెనీకి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు, మేము వృత్తి నైపుణ్యం, నిజాయితీ, చిత్తశుద్ధితో వ్యవహరిస్తాము. అత్యున్నత నీతి, నైతిక ప్రమాణాలకు లోబడి ఉంటాము. మేము పనిచేసే దేశాలలో సాంస్కృతికంగా తగిన ప్రవర్తనను మేము కలిగి ఉంటాం. మా ప్రవర్తన న్యాయంగా, పారదర్శకంగా ఉండటమే కాదు థర్డ్ పార్టీలకు కూడా పారదర్శకంగా కనపడేలా ఉండేలా చూస్తాం.
6. మేము మా వాటాదారులందరి మానవ హక్కులు, మర్యాదను గౌరవిస్తాము.
7. మేము మా వాటాదారుల ప్రయోజనాలు పరిరక్షించేందుకు ప్రయత్నిస్తాం, వారిలో ప్రతి ఒక్కరితోనూ న్యాయంగా వ్యవహరిస్తాము. ఏ రకమైన అన్యాయమైన వివక్షకు తావు ఇవ్వము.
8. మా వాటాదారుల కోసం మేము చేసే ప్రకటనలు సదుద్దేశంతో, యధార్థంతో ఉంటాయి.
9. మేము ఎటువంటి అనుచిత వ్యాపార విధానాలు, ఆంక్షలకు పాల్పడబోము.
10. సదుద్దేశంతో వ్యక్తం చేసే ఆందోళన లేదా ఏదైనా సందేహాలు లేవనెత్తడం లేదా ఈ నియమావళి ఉల్లంఘన లేదా ఉల్లంఘన జరుగుతున్నదన్న భావనలను తెలియజెప్పేందుకు మా వాటాదారులందరికీ మేము తగిన వేదికలు సమకూర్చుతాం.
11. సదుద్దేశంతో ఆందోళనలు వ్యక్తం చేసేందుకు ఫిర్యాదు చేసేందుకు మేము భయం, ప్రతీకారానికి తావు లేని స్వేచ్ఛాయుత వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రయత్నిస్తాము. సదుద్దేశంతో లేదా ప్రజా ప్రయోజనార్థ విషయాలు లేవనెత్తినందుకు లేదా బహిర్గతం చేసినందుకు ఎవరిని శిక్షించము, బాధపడేలా చేయము.
12. ఈ నియమావళిలో పొందుపరిచిన రీతిలో మా వ్యాపార నాయకులు తమ ప్రవర్తన ద్వారా, మాన కంపెనీలు నెలకొల్పిన తగిన ప్రక్రియలకు అనుగుణంగా నైతిక ప్రమాణాలపరంగా తమ నిబద్ధతను చాటుతారని మేము ఆశిస్తున్నాము.
13. మేము కార్యకలాపాలు నిర్వహించే దేశాల్లోని చట్టాలు లేదా మాకు వర్తించే ఏవైనా ఇతర చట్టాలకు మేము కట్టుబడి ఉంటాము. వర్తించే చట్టం లేదా ఉద్యోగ నిబంధనల ప్రకారం స్పష్టంగా వ్యర్తించే నియమావళి నిబంధనలకు సంబంధించి, చట్టం ఆ నిబంధనలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. ఏదైనా వర్తించే చట్టం క్రింద నిర్దేశించబడిన ప్రమాణాలు నియమావళి కంటే తక్కువగా ఉన్న సందర్భంలో, మేము నియమావళి నిబంధనల ప్రకారం నడుచుకుంటాము.

**గుర్తుంచుకోండి**

సదుద్దేశం అంటే మీరందించే సమాచారం నిజమైనదని సహేతుకమైన నమ్మకం కలిగి ఉండటం. తలెత్తే ఉల్లంఘన లేదా ఫిర్యాదు చేసే కేసుకు సంబంధించి మొత్తం సాక్ష్యాలు కలిగి ఉండాలని అర్థం కాదు.

# మా ఉద్యోగులు



'మా విలువలు, ఆలోచనలు పంచుకునే ఉత్తమ వ్యక్తులు మనకు దొరికినప్పుడు, వారు సొంతంగా పనిచేసేందుకు స్వేచ్ఛ కల్పిస్తాం. వారికి మేము బంధనాలు విధించం. వారిని ప్రోత్సహిస్తాం, నాయకత్వ స్థాయికి ఎదిగేలా వారికి అవకాశాలు అందిస్తాం'

**జె.ఆర్.డి. టాటా**

ఛైర్మన్, టాటా సన్స్ (1938-1991)

## D. మా ఉద్యోగులు

### సమాన అవకాశాలు కల్పించే యజమాని

1. మా ఉద్యోగులందరికీ, మా కంపెనీలో ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులకు మేము సమాన అవకాశాలు కల్పిస్తాం. జాతి, కులం, మతం, రంగు, వారసత్వం, వైవాహిక స్థితి, లింగం, లైంగిక భావన, వయస్సు, జాతీయత, జాతి మూలాలు, వైకల్యం లేదా వర్తించే చట్టాల ప్రకారం రక్షణ పొందుతున్న వారిపై ఎటువంటి అన్యాయమైన వివక్ష చూపము.

2. ఉద్యోగులను నియమించేటప్పుడు, ఉద్యోగుల అభ్యున్నతి, పదోన్నతుల విషయంలో మా నిర్ణయాలు పనితీరు, ప్రతిభ, సమర్థత, పొటెన్షియల్‌పై ఆధారపడి ఉంటాయి.

3. వర్తించే చట్టాలు, ఈ నియమావళిలోని నిబంధనలకు అనుగుణంగా వైవిధ్యం, సమానత్వాన్ని ప్రోత్సహించేలా మా ఉద్యోగుల విధానాలు న్యాయబద్ధంగా, పారదర్శకంగా, స్పష్టంగా ఉంటాయి. ఈ విధానాలు ఉద్యోగం, శిక్షణ, అభివృద్ధి, పనితీరు నిర్వహణకు సంబంధించిన స్పష్టమైన నియమాలు తెలియజేస్తాయి.

### ప్రశ్నలు & జవాబులు

**ఉద్యోగ అవసరాల కోసం విస్తృతంగా ప్రయాణించాల్సి ఉంటుంది. ఒక అభ్యర్థికి ఆ పనిలో తగిన అర్హతలు, అనుభవం ఉంది. కాని ఆ అభ్యర్థి సింగిల్ పేరెంట్. ఆ కారణంగా ఉద్యోగ అవసరాల్లో ఆ అభ్యర్థి సామర్థ్యాన్ని గణనీయంగా ప్రభావితమవుతుందని నేను భావిస్తున్నాను. ఆ పరిస్థితుల్లో నేనేం చేయాలి?**

జవాబు: ఈ నియమావళి ప్రకారం ఉద్యోగి నియామకం అన్నది ప్రతిభపై ఆధారపడి ఉండాలి. ఉద్యోగ నిమిత్తం ఆ అభ్యర్థి ప్రయాణాలు చేపట్టకపోవచ్చని మనం ముందుగానే ఊహించడం సబబు కాదు. అర్హులైన అభ్యర్థులందరికీ సమాన అవకాశాలు కల్పించాలే లేదా ఆ ఉద్యోగానికి సంబంధించిన ప్రయాణాలు చేయగలరా అని జస్టిపై చేయాలి. సింగిల్ పేరెంట్ అయినంత మాత్రమే వారిపై నియామకంలో ఏ దశలోనైనా లేదా ప్రస్తుతం మన కంపెనీలో చేస్తున్న ఉద్యోగం విషయంలో వివక్ష చూపరాదు.

### గుర్తుంచుకోండి...

వేధింపులను ఏ రూపంలోనూ మేము సహించము. కాబట్టి, పనిప్రదేశంలో ప్రతీ ఉద్యోగి కూడా దుష్ప్రవర్తన కలిగి ఉండరని మేము ఆశిస్తున్నాం.

### గౌరవం, మర్యాద

4. సహనం, అవగాహన, పరస్పర సహకారం, వ్యక్తిగత గోప్యతకు గౌరవం ఆధారంగా సానుకూల పని వాతావరణం సృష్టించేందుకు మా నాయకులు బాధ్యత వహిస్తారు.
5. మన పని వాతావరణంలో ప్రతి ఒక్కరినీ గౌరవంగా, మర్యాదపూర్వకంగా చూడాలి. లైంగిక, శారీరక, మౌఖిక లేదా మానసిక వేధింపులను మేము సహించము.
6. మేము స్పష్టమైన, న్యాయబద్ధమైన క్రమశిక్షణా విధానాలు కలిగి ఉన్నాము, ఇందులో తప్పనిసరిగా ఉద్యోగి తన వాదనను వినిపించే హక్కు కూడా ఉంటుంది.
7. మేము మా ఉద్యోగుల గోప్యత హక్కును గౌరవిస్తాము. పని వాతావరణం వెలుపల వారి ప్రవర్తనతో మాకు ఎటువంటి సంబంధం ఉండదు. అయితే ఆ ప్రవర్తన వారి పని తీరును దెబ్బతీసేలా, ప్రయోజన వైరుధ్యాలు సృష్టించేలా లేదా మన ప్రతిష్ఠ లేదా వ్యాపార ప్రయోజనాలపై ప్రతికూల ప్రభావం చూపేలా ఉండకూడదు.

### మానవ హక్కులు

8. మేము పనిప్రదేశాల్లో బాలలను ఉద్యోగాల్లో నియమించం.
9. ఏ రూపంలోనూ వెట్టిచాకిరీని మేము ఉపయోగించం. ఉద్యోగుల వ్యక్తిగత పత్రాల స్వాధీనం చేసుకోవడం లేదా మాతో ఉద్యోగం చేసేందుకు లేదా మాతో పనిచేసేందుకు మాకు లేదా వేరే ఎవరికైనా చెల్లింపులు జరిపేలా ఒత్తిడి చేయము.

### లంచం & అవినీతి

10. మా ఉద్యోగులు, ఏజెంట్లు, మధ్యవర్తులు సహా మాకు ప్రాతినిధ్యం వహించే వారు, మా వ్యాపార నిర్వహణ కోసం ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అక్రమ లేదా అనుచిత చెల్లింపులు లేదా సమానమైన ప్రయోజనాలు పొందడం లేదా ఇవ్వడం వంటివి చేయరు.

**గుర్తుంచుకోండి....**

లంచం, అవినీతి వ్యతిరేకత, పోటీ వ్యతిరేకత, డేటా గోప్యత మొదలైనవాటికి సంబంధించిన ఏదైనా చట్టాన్ని ఒక్క ఉద్యోగి ఉల్లంఘించినా తీవ్రమైన ఆర్థిక జరిమానాలు విధించడం జరుగుతుంది. వాటి వలన కంపెనీ ప్రతిష్ఠ కోలుకోలేని దెబ్బతగలవచ్చు.

## బహుమతులు & ఆతిథ్యం

11. సాధారణ వ్యాపార కార్యకలాపాల్లో భాగంగా వ్యాపార బహుమతులు ఆతిథ్యం కొన్నిసార్లు ఇవ్వాల్సి ఉంటుంది. ఏది ఏమైనప్పటికీ, బహుమతులు లేదా ఆతిథ్యం (వినోదం లేదా ప్రయాణం సహా) తరచుగా ఉన్నా లేదా గణనీయమైన విలువను కలిగి ఉంటే, అవి అక్రమ చెల్లింపులు అనే భావనను కలిగించవచ్చు లేదా వాస్తవ ప్రయోజన వైరుధ్యాన్ని సృష్టించవచ్చు. కాబట్టి, ఇచ్చే, తీసుకునే బహుమతులు, ఆతిథ్యం విలువపరంగా నిరాడంబరంగా, సముచితంగా ఉండాలి. అవి మన కంపెనీ బహుమతులు, ఆతిథ్య విధానానికి అనుగుణంగా ఉండాలి.

## సంఘంగా ఏర్పడేందుకు స్వేచ్ఛ

12. అసోసియేషన్‌లలో చేరడానికి లేదా వారి వ్యక్తిగత సామర్థ్యాలలో పౌర లేదా ప్రజా వ్యవహారాల్లో పాల్గొనేందుకు ఉద్యోగులకు ఆసక్తి ఉంటుందనే విషయాన్ని మేము మేము గుర్తించాము. అయితే అటువంటి కార్యకలాపాలు మా కంపెనీ ప్రయోజనాలతో అసలు లేదా సంభావ్య వైరుధ్యాన్ని సృష్టించకుండా ఉండాలి. ఈ నియమావళిలోని 'ప్రయోజన వైరుద్ధ్యం' నిబంధనల ప్రకారం వర్తించే కంపెనీ విధానాలు, చట్టానికి అనుగుణంగా మన ఉద్యోగులు ఆ విషయాలు తప్పనిసరిగా తెలియజేయాలి అటువంటి పనుల కోసం ముందస్తు అనుమతి పొందాలి.

### గుర్తుంచుకోండి

ఒక సాధారణ నియమంగా మనం మన వ్యాపార అసోసియేట్ నుంచి బహుమతి లేదా ఆతిథ్యాన్ని అంగీకరించవచ్చు, అయితే ఆ బహుమతి

- నిరాండబర విలువ కలిగి ఉండాలి, అలాగే అది అందించేవారికి ఏ రకంగాను ప్రాధాన్యత ఆదరణ లభిస్తుందనే భావన (దాని ద్వారా తప్పనిసరిగా చేయాలనే బాధ్యత) కలిగించరాదు.
- అది మన కంపెనీ ప్రయోజనాల కోసం ఉత్తమ రీతిలో పనిచేసే సామర్థ్యాన్ని ప్రభావితం చేయరాదు, ప్రభావితం చేస్తున్నట్టు కనిపించరాదు
- ఆ విషయం ప్రజలకు వెల్లడి అయితే అది కంపెనీ లేదా ఇచ్చిన వారిని ఇబ్బందులకు గురిచేయరాదు.

ఈ బహుమతులు ఎప్పుడూ అనుచితమైనవే, వీటిని ఎప్పుడూ ఇవ్వరాదు, అంగీకరించరాదు:

- నగదు బహుమతి లేదా బంగారం లేదా ఇతర విలువైన రాళ్లు, రత్నాలు;
- వర్తించే చట్టాల ప్రకారం నిషేధించిన బహుమతులు;
- లంచం, ముడుపులు లేదా సదుపాయ చెల్లింపుల స్వభావం కలిగిన బహుమతులు*;
- బహుమతి ఇస్తున్న వారి కంపెనీ, తీసుకుంటున్న వారి సంస్థ నిషేధించిన బహుమతులు
- సేవ రూపంలో బహుమతులు లేదా నగదేతర ప్రయోజనాలు (ఉదా. ఉద్యోగం ఇస్తానని హామి)

(* సదుపాయ చెల్లింపు అన్నది సాధారణ ప్రభుత్వ న్యాయపరమైన చర్యలు పొందేందుకు లేదా వేగవంతం చేసేందుకు, అంటే పర్మిట్లు జారీ చేయడం లేదా కస్టమ్స్ అధీనంలో ఉన్న వస్తువులు విడిపించడం)

### మా దగ్గర ఉద్యోగం చేస్తూ బయట పనులు చేయడం

13. మీ ఖాళీ సమయంలో పారితోషికం తీసుకొని లేదా తీసుకోకుండా మా కంపెనీలో ఉద్యోగం చేస్తూ బయట మరో ఉద్యోగం చేయడం, బాధ్యతాయుతమైన స్థానాన్ని అంగీకరించడం లేదా బయట వ్యాపారాన్ని నిర్వహించడం వలన మా కంపెనీలో సమర్థవంతంగా పని చేసే మీ సామర్థ్యానికి ఆటంకం కలుగవచ్చు లేదా ప్రయోజన వైరుధ్యాలకు దారితీయవచ్చు. అటువంటి కార్యకలాపాలు ఏవి కూడా మన కంపెనీకి చెందిన కస్టమర్, సరఫరాదారు, పంపిణీదారు లేదా పోటీదారుతో ఉండకూడదు. ఈ కోడ్ 'ప్రయోజన వైరుధ్యాలు ' నిబంధన ప్రకారం, వర్తించే కంపెనీ విధానాలు, చట్టానికి అనుగుణంగా అట్టి విషయాలు మా ఉద్యోగులు తప్పనిసరిగా తెలియజేయాలి. అటువంటి పనుల కోసం కోసం ముందస్తు అనుమతి పొందాలి.

### సమాచారం, ఆస్తుల నిజాయితీ.

14. మన రికార్డులు, అంతర్గత, వెలుపరి సమాచారం, నివేదికలు సహా ఆర్థిక ప్రకటన విషయంలో రాజీపడటం, ఉద్దేశపూర్వక తప్పిదాలు, లేదా వాస్తవాలు వక్రీకరించే చర్యలకు మా ఉద్యోగాలు పాల్పడరాదు.

15. కంపెనీ లేదా వ్యాపార సంబంధిత సమాచారాన్ని బహిర్గతం చేయడానికి ముందు మా ఉద్యోగులు, డైరెక్టర్లు తగిన అనుమతిని పొంది ఉండాలి. అలా బహిర్గతం చేసే సమాచారం కంపెనీ మీడియా, కమ్యూనికేషన్ విధానానికి అనుగుణంగా ఉండాలి. సోషల్ మీడియా సహా అన్ని రకాల మీడియా లేదా వేదికలకు ఇది వర్తిస్తుంది.

16. మా ఉద్యోగులు కంపెనీకి అందించిన వ్యక్తిగత డేటా లేదా సమాచారం నిజాయితీగా ఉండేలా నిర్ధారించాలి. వర్తించే కంపెనీ విధానాలు లేదా చట్టానికి అనుగుణంగా మాకు అందించిన డేటా లేదా సమాచార గోప్యతను మేము కాపాడుతాము.

17. మా ఉద్యోగులు మన కంపెనీకి చెందిన సమస్త రహస్య సమాచారాన్ని, మేధోసంపత్తిని గౌరవించాలి, రక్షించాలి.

18. థర్డ్‌పార్టీకి చెందిన మేధోసంపద, డేటాను మా ఉద్యోగులు పరిరక్షించాలి, మా ఉద్యోగులు తమ ఆధీనంలోకి వచ్చే అటువంటి మేధోసంపద, డేటాను దుర్వినియోగం చేయకూడదు. వర్తించే కంపెనీ విధానాలు లేదా చట్టానికి లోబడి తప్ప ఇతరులెవరితోనూ ఆ విషయాలు పంచకూడదు.

19. మన కంపెనీ లేదా ఏదైనా థర్డ్ పార్టీకి చెందిన ఏదైనా రహస్య సమాచారం లేదా మేధోసంపద, డేటా నష్టం, దొంగతనం లేదా విధ్వంసం గురించి వెంటనే మన ఉద్యోగులు నివేదించాలి.

### ప్రశ్నలు & జవాబులు

**నేను కంపెనీ ఫైనాన్స్ విభాగంలో అకౌంటెంట్‌ని. నా కళాత్మక నైపుణ్యాల కారణంగా పిల్లల కోసం కార్టూన్లు గీయాలని నాకు ఒక ఆఫర్ వచ్చింది. దానికి నాకు పారితోషకం కూడా లభిస్తుంది. ఈ పనిని నేను వారాంతాల్లో చేయాలనుకుంటున్నాను. ఈ ఆఫర్ అంగీకరించడానికి ముందు నేనేం చేయాలి?**

ఆఫర్ అంగీకరించే ముందు కంపెనీ విధానాలు, నియమాల ప్రకారం మీరు ఆ విషయాన్ని సూపర్‌వైజర్‌కు బహిర్గతం చేయాలనుకుంటున్నారా లేదా అని నిర్ధారించుకోవాలి. తద్వారా మీరు ఆ పని చేపట్టడం మన కంపెనీ ప్రయోజనాలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందా అన్నది కంపెనీ నిర్ణయిస్తుంది. అలా లేదు అని కంపెనీ నుంచి మీకు సమాచారం అందితే మీరు ఆ పని చేపట్టవచ్చు. అంతే కాదు మీరు వెల్లడించిన పరిస్థితుల్లో ఏమైనా మార్పులు చోటుచేసుకుంటే ఆ విషయాన్ని కంపెనీ దృష్టికి తీసుకురావడం మీ బాధ్యత.

20. మన కంపెనీ స్థిరచరాస్తులు సహా కంప్యూటర్, కమ్యూనికేషన్ పరికరాలను ఏ అవసరం కోసం అయితే ఉద్యోగికి ఇచ్చారో వాటి కోసమే వాటిని ఉపయోగించాలి. అలాంటి ఆస్తులను దుర్వినియోగపరచరాదు. మోసం ముప్పు, మా ఆస్తుల దుర్వినియోగం, దురుపయోగం వంటివి జరగకుండా మేము తగిన ప్రక్రియలు నెలకొల్పుతాం.

21. వర్తించే అన్ని యాంటీ-మనీలాండరింగ్, మోసం, అవినీతి నిరోధక చట్టాలకు కట్టుబడి ఉంటాము. అటువంటి చట్టాల ఉల్లంఘనలు జరగకుండా నివారించేందుకు మేము తగిన ప్రక్రియలు ఏర్పాటు చేస్తాము.

## ఇన్‌సైడర్ ట్రేడింగ్

22. పబ్లిక్ డొమైన్‌లో లేని ధరలను ప్రభావితం చేసే సున్నిత సమాచారాన్ని యాక్సెస్ చేయడం లేదా కలిగి ఉన్నప్పుడు ఆ సమాచారాన్ని ద్వారా లబ్ది పొందేందుకు మా ఉద్యోగులు ఏ రూపంలోనూ ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడరాదు, లేదా ఇతరుల అంటే తక్షణ కుటుంబం, స్నేహితులుస, వ్యాపార అసోసియేట్లకు సాయపడరాదు, వాటి ద్వారా ఎటువంటి ప్రయోజనాలు పొందదారు.

**ప్రశ్నలు - జవాబులు**

**మా కంపెనీ ఇటీవల కొత్త వ్యాపారం ప్రారంభించినట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి, ప్రముఖ వ్యాపార వార్తాపత్రికలో జర్నలిస్టుగా ఉన్న మీ స్నేహితుడు తన రాబోయే కథనంలో కవర్ చేసేందుకు ఆ వ్యాపారం గురించి మరింత సమాచారం అందించమని మిమ్మల్ని కోరారు. అతను మిమ్మల్ని కోట్ చేయనని లేదా మీ గుర్తింపును బహిర్గతం చేయనని వాగ్దానం చేశారు. మీరు అతనికి ఈ సమాచారం ఇవ్వాలా?**

లేదు. వెల్లడించేవారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామి ఇచ్చినప్పటికీ ఆ స్వభావం కలిగిన సమాచారాన్ని మీడియాకు తెలియజేయకూడదు. కంపెనీలో అధీకృత వ్యక్తులకు మాత్రమే మీడియాతో మాట్లాడేందుకు, ఆ సమాచారాన్ని వెల్లడించేందుకు అనుమతి ఉంటుంది.

మన కంపెనీకి "సోషల్ మీడియా వినియోగం" విధానం ఉంది. మీ ఖాళీ సమయాల్లో అలాంటి సోషల్ మీడియాను ఉపయోగించినా అందులో ఏం చేయాలి, ఏం చేయకూడదు అని స్పష్టంగా ఉంది. అలాంటి విధానం ఎందుకు?

ఎక్స్‌టర్నల్ కమ్యూనికేషన్ తీవ్రమైన విషయం. దాన్ని జాగ్రత్తగా మ్యానేజ్ చేయాలి. ఎందుకంటే మన కంపెనీ లేదా దాని వ్యాపారాలకు సంబంధించిన సమాచారం స్పష్టంగా, నిజాయితీగా ఉండాలి. అలాగే మనం ఇతర పార్టీలకు ఇచ్చిన హామీలను అవి ఉల్లంఘించేలా ఉండకూడదు. ప్రతి వ్యాపారంలో బయటి ప్రపంచానికి సమాచారం తెలియజేసేందుకు తగిన అధికారం కలిగిన అధికారులు ఉంటారు. మీరు ఏదైనా సమాచారం అందుకున్నా లేదీ మీరు బయటికి తెలియజేయాలనుకున్నా ఆ విషయాన్ని మీరు ఆ అదికారులు తెలియజేయాలి. సోషల్ మీడియాను ఉపయోగించడంలో ప్రత్యేకించి బ్లాగులు లేదా సోషల్ నెట్‌వర్కింగ్ సైట్‌లలో, మీరు మన కంపెనీ లేదా మనం చేసే వ్యాపారం గురించి మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. స్నేహితులతో చాట్ చేస్తున్నట్లు లేదా వ్యక్తిగత అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నట్లు మీకనిపించవచ్చు, కానీ అలాంటప్పుడు కూడా మీరు మన కంపెనీకి సంబంధించిన ఎలాంటి రహస్య సమాచారాన్ని వెల్లడించకూడదు.

**గుర్తుంచుకోండి.**

ఇతరుల ఆస్తి హక్కులను మేము గౌరవిస్తాం. వారి ఆస్తులు, మేధోసంపద లేదా వ్యాపార రహస్యాలు సహా అనధికార సాఫ్ట్‌వేర్లు కాపీ చేయడం లేదా డౌన్ లోడ్ చేయడం, ట్రేడ్‌మార్కులు, కాపీరైట్ కలిగిన మెటీరియల్ లేదా లోగోలను దుర్వినియోగం చేయము. కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్‌లను అనధికారికంగా కాపీలు తయారు చేయడం లేదా మన కంపెనీ కంప్యూటర్‌లలో లైసెన్స్ లేని వ్యక్తిగత సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించడం వంటివి చేయరాదు.

### నిషేధించిన మాదకద్రవ్యాలు, పదార్థాలు

23. నిషేధించిన డ్రగ్స్, పదార్థాల ఉపయోగం వలన మన పనిప్రదేశాల్లో భద్రత, ఇతర ముప్పులకు కారణమవుతుంది. మన పని ప్రదేసాలు లేదా మన కంపెనీ విధుల్లో ఉండగా నిషేధిత డ్రగ్స్, పదార్లాలు కలిగి ఉండటం, వినియోగంచడం లేదా పంపిణీ చేయడాన్ని మేము సహించము.

### ప్రయోజన వైరుధ్యాలు

24. మా ఉద్యోగులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ఎల్లప్పుడూ మా కంపెనీ ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరించాలి. వారి సన్నిహిత వ్యక్తిగత సంబంధాలు సహా ఏదైనా వ్యాపారం లేదా వ్యక్తిగత అనుబంధం మన కంపెనీ లేదా మన కార్యకలాపాలలో వారి పాత్రలు, విధులతో ప్రయోజనాల వైరుధ్యాన్ని సృష్టించకుండా చూసుకోవాలి. మన ఉద్యోగులు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మా కంపెనీ లేదా మా గ్రూప్ కంపెనీల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉండే ఏ వ్యాపారం, సంబంధం లేదా కార్యాకలాపాల్లో పాల్గొనకూడదు.

25. ఏవైనా వాస్తవ లేదా సంభావ్య ప్రయోజనాల వైరుధ్యాలు తలెత్తితే, సంబంధిత వ్యక్తి తక్షణమే అటువంటి వైరుధ్యాలను నివేదించాలి. వర్తించే చట్టం, కంపెనీ విధానానికి అనుగుణంగా అవసరమైన అనుమతులు పొందాలి. సత్వర పద్ధతిలో వైరుధ్యాలు పరిష్కరించడానికి లేదా నివారించడానికి సూచించిన విధంగా సంబంధిత ఉద్యోగి అవసరమైన చర్య వేగవంతంగా తీసుకోవడానికి వీలుగా, మా కంపెనీ పాలసీలో నిర్వచించిన విధంగా తగిన అధికారం కలిగిన అధికారికి సదరు ఉద్యోగికి సహేతుక సమయంలో తెలియజేస్తారు.

26. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కాకుండా ఇతర ఉద్యోగులందరి విషయంలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్/మేనేజింగ్ డైరెక్టర్ సమర్థ అధికారం కలిగి ఉంటారు, వారు అటువంటి కేసులను త్రైమాసిక ప్రాతిపదికన డైరెక్టర్ల బోర్డుకు నివేదించాలి. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ / మేనేజింగ్ డైరెక్టర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల విషయంలో మన కంపెనీ డైరెక్టర్ల బోర్డు సమర్థ అధికారం కలిగి ఉంటుంది.

**ప్రశ్నలు - జవాబులు**

**మా కంపెనీ కస్టమర్ డేటాబేస్ నిర్వహణ బాధ్యత మీపై ఉంది. మీ స్నేహితుల్లో ఒకరు వ్యాపార వెంచర్‌ను ప్రారంభిస్తున్నారు, తన మార్కెటింగ్ ప్రయోజనాల కోసం ఈ డేటాబేస్ నుంచి కొన్ని వివరాలు అందించాలని మిమ్మల్ని అభ్యర్థిస్తున్నారు. ఆ డేటాను, అలాగే తనకు అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతానని అతను మీకు హామీ ఇచ్చాడు. మీరు అలా చేయవచ్చా?**

లేదు. మీరు కస్టమర్ సమాచార గోప్యతను గౌరవించాలి. తగిన అధికారం లేకుండా ఏ వ్యక్తితోనూ డేటాబేస్ ఏ భాగాన్ని వెల్లడించకూడదు.

**మన కంపెనీకి చెందిన వివిధ వ్యాపార యూనిట్ల ఆదాయ వివరాల సమాచారం మీరు కలిగి ఉన్నారు. సాయంత్రం స్నేహితులతో సరదాగా గడుపుతున్న సమయంలో మీ స్నేహితుడు ఒకరు మన కంపెనీ ఆర్థిక పనితీరు గురించి ఆరా తీస్తారు. మీరు మీ స్నేహితుడితో వివరణాత్మక సమాచారాన్ని పంచుకోరు, కానీ సుమారుగా రాబడి గణాంకాలు తెలియజేస్తారు. మీ ఈ ప్రవర్తన సరైనదేనా?**

సరికాదు. ఈ సమాచారం తెలుసుకోవల్సిన అవసరం లేని ఇతరులతో మా కంపెనీ ఆర్థిక సమాచారాన్ని వెల్లడించేందుకు మీకు అనుమతి లేదు. ఆర్థిక సమాచారం ఎల్లప్పుడూ భద్రంగా ఉంచాలి. అవసరమైన అనుమతులు పొందిన తర్వాత మాత్రమే తెలుసుకోవల్సిన అవసరం ప్రాతిపదికన మాత్రమే బహిర్గతం చేయాలి. ప్రజలకు సాధారణంగా అందుబాటులో లేని ఏదైనా ధర సున్నిత సమాచారాన్ని చేరవేయడమన్నది ఇన్‌సైడర్ వ్యాపార చట్టాల ఉల్లంఘన కిందకు వస్తుంది.

27. చారిత్రక కారణాల వల్ల ఏర్పడిన ప్రయోజన వివాదంతో సంబంధం లేకుండా వాటితో ఆసక్తి కలిగిన ఉద్యోగులందరూ వాటికి సంబంధించిన పూర్తి వివరాలు మేనేజ్‌మెంట్‌కు వెల్లడించాలి. కంపెనీలో చేరే సమయంలో ఉద్యోగులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ప్రయోజన వివాదానికి దారి తీసే లేదా ముందు ముందు కారణమవుతుందని భావించే తమ తక్షణ కుటుంబం (తల్లిదండ్రులు, తోబుట్టువులు, జీవిత భాగస్వామి, భాగస్వామి, పిల్లలు సహా) లేదా వారికి సన్నిహిత వ్యక్తిగత సంబంధాలు ఉన్న వ్యక్తులు, పోటీదారు, సరఫరాదారు కస్టమర్ లేదా డిస్ట్రిబ్యూటర్ లేదా మన కంపెనీతో లావాదేవీలు నిర్వహించే కుటుంబ వ్యాపారం లేదా కంపెనీ లేదా సంస్థ గురించిన పూర్తి వివరాలు ఉద్యోగి వెల్లడించాలి.

గుర్తుంచుకోండి.

ప్రయోజన వైరుధ్యం అన్నది ఉద్యోగి లేదా వారి తక్షణ కుటుంబం (తల్లిదండ్రులు, తోబుట్టువులు, జీవిత భాగస్వామి, భాగస్వామి, పిల్లలు సహా), బంధువులు లేదా సన్నిహిత వ్యక్తిగత సంబంధంతో (ఉద్దేశ నిర్ధారణపై ఆధారపడి) చేపట్టే ఏదైనా పని, లావాదేవీ, సంబంధం లేదా సేవ ద్వారా గుర్తించవచ్చు. వాటి కారణంగా ఉద్యోగి కంపెనీలో తన విధులను సక్రమంగా నిర్వర్తించలేకపోవచ్చు.

**<u>ప్రయోజన వైరుధ్య తలెత్తే అంశాల ఉదాహరణలు.</u>**

ఒక ఉద్యోగి లేదా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఈ విధంగా వ్యవహరించినప్పుడు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రయోజన వైరుధ్యం తలెత్తుతుంది:

(a) మన కంపెనీతో లావాదేవీలు నిర్వహించే పార్టీ ఎవరితోనైనా వ్యాపారం లేదా కార్యకలాపాలు లేదా సంబంధం కలిగి ఉన్నప్పుడు;

(b) ఏదైనా లావాదేవీకి సంబంధించి నిర్ణయాలు తీసుకోవడం లేదా ప్రభావితం చేయడం ద్వారా వ్యక్తిగతంగా లేదా కుటుంబ సభ్యులకు లేదా సన్నిహిత వ్యక్తిగత సంబంధంలో ఉన్న ఏ వ్యక్తికి అయినా అనుచిత ప్రయోజనాన్ని అందించేగలిగే స్థితిలో ఉన్నప్పుడు:

(c) కంపెనీ తరపున ఉద్యోగి వ్యాపారం నిర్వహించేటప్పుడు (సరఫరాదారు లేదా ఖాతాదారుతో కంపెనీ వ్యాపార నిర్ణయాన్ని ప్రభావితం చేసే హోదాలో ఉన్నప్పుడు) అక్కడ ఉద్యోగి బంధువు లేదా సన్నిహిత వ్యక్తిగత సంబంధం వ్యక్తి ప్రధాన అధికారి లేదా ప్రతినిధిగా ఉండటం, తద్వారా బంధువు/సన్నిహిత వ్యక్తిగత అనుబంధం కలిగిన వ్యక్తికి వ్యక్తిగత ప్రయోజనం లేదా ప్రయోజనం చేకూరడం.

(d) మన కంపెనీ లేదా ఏదేని గ్రూపు కంపెనీలో ఉద్యోగం చేస్తున్న బంధువు లేదా సన్నిహత వ్యక్తిగత అనుబంధం కలిగిన వ్యక్తికి సంబంధించి అందించే ప్రయోజనాలు అంటే వేతనం లేదా ఇతర ఏదైనా పారితోషికం, పోస్టింగ్, ప్రమోషన్‌లో ప్రభావితం చేసే స్థితిలో ఉన్నప్పుడు

(e) మన కంపెనీ లేదా మా గ్రూప్ కంపెనీల ప్రయోజనాలు దెబ్బతీసే లేదా రాజీపడే పనులు చేపట్టడం; లేదా

(f) మన కంపెనీ లేదా మన గ్రూప్ కంపెనీల ఉత్తమ ప్రయోజనాల రీత్యా స్వతంత్ర ఆలోచన ప్రకారం తగదు అని భావించిన పనులు చేసినప్పుడు.

28. అవసరమైన వివరాలు వెల్లడి చేయడంలో విఫలమై, సదరు ఉద్యోగి లేదా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెల్లడించాల్సిన ప్రయోజన వైరుధ్యాల గురించి మన మేనేజ్‌మెంట్ తెలుసుకుంటే మన మేనేజ్‌మెంట్ ఆ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తుంది. ఉద్యోగ నిబంధనల ప్రకారం తగిన క్రమశిక్షణా చర్యలు చేపడుతుంది.

అటువంటి విషయాలన్నింటిలో మేము స్పష్టమైన, న్యాయమైన క్రమశిక్షణా విధానాలు అనుసరిస్తాము. ఉద్యోగికి తన వాదనను వినిపించే హక్కును గౌరవిస్తాము

.

**వర్తించే కంపెనీ విధానం ప్రకారం సాధారణంగా ఆమోదించే కార్యకలాపాలకు ఉదాహరణలు (వెల్లడి తర్వాత)**

కింది సందర్భాలలో బాధ్యతాయుతమైన స్థానాన్ని (వేతనంతో లేదా వేతనం లేకుండా) అంగీకరించేందుకు సాధారణంగా అనుమతించడం జరుగుతుంది. అయితే వాటికి కేటాయించే సమయం కారణంగా సదరు ఉద్యోగి కంపెనీలో చేపట్టే ప్రాథమిక విధులు, బాధ్యతలకు భంగం కలగడం, దృష్టి మళ్లడం వంటివి జరగకూడదు. అటి విషయాలు ఉంటే తక్షణమే కంపెనీలోకి తగిన అధికారికి వాటి గురించి తెలియజేయాలి:

(a) మన గ్రూప్ కంపెనీలు, జాయింట్ వెంచర్లు లేదా అసోసియేట్ కంపెనీలలో ఏదైనా బోర్డులలో డైరెక్టర్ పదవులు

(b) విద్యా/వృత్తిపరమైన సంస్థలలో సభ్యత్వాలు/బాధ్యత గల స్థానాలు, అయితే వాటి కారణంగా మన కంపెనీ ప్రయోజనాలు ప్రోత్సహించాలి.

(c) ప్రభుత్వ కమిటీలు/సంఘాలు లేదా సంస్థలలో సభ్యత్వాలు లేదా భాగస్వామ్యం.

**ప్రశ్నలు & జవాబులు**

**మీతో పనిచేసే సహోద్యోగితో మీకు సంబంధం ఉంది, వారు ఇటీవలే మీ బృందంలోకి చేరారు, వారు మీకు రిపోర్టు చేస్తున్నారు. మీరు ఏమి చేయాలి?**

రిపోర్టింగ్ సంబంధం కలిగిన మరొక ఉద్యోగితో ప్రేమ లేదా లేదా సన్నిహిత వ్యక్తిగత సంబంధాలు కలిగి ఉండి, ఒకరి పనితీరును మదింపు చేసే బాధ్యతలు మరొకరికి ఉంటే కచ్చితంగా అది ప్రయోజన వైరుధ్యానికి కారణమవుతుంది. అలాంటి పరిస్థితిలో, మీరు తలెత్తే ప్రయోజన వైరుధ్యాన్ని మీ సూపర్‌వైజరుకు తెలియజేయాలి.

**మీరు ఇంతకు ముందు ఉద్యోగం చేసిన ఉన్న కంపెనీకి మీ కంపెనీ ఇప్పుడు ఒక ప్రతిపాదనను సమర్పిస్తోంది. మీ పాత కంపెనీకి సంబంధించి మీ దగ్గర కీలక సమాచారం ఉంది. ఆ సమాచారాన్ని ప్రస్తుత కంపెనీకి ఇస్తే కాంట్రాక్టు సాధిస్తుందని మీరు నమ్ముతున్నారు. అలాంటప్పుడు ఆ సమాచారాన్ని ఇవ్వాలా?**

లేదు. మీరు ఆ సమాచారాన్ని మీ కంపెనీకి తెలియజేయకూడదు. ఎందుకంటే అది థర్డ్ పార్టీకి సంబంధించిన రహస్య సమాచారం. మీరు గతంలో పనిచేసిన కంపెనీలకు సంబంధించిన రహస్య సమాచారాన్ని కాపాడాలన్న తన ఉద్యోగుల బాధ్యతను మీ కంపెనీ గౌరవిస్తుంది.

**మీ కంపెనీ ప్రొక్యూర్‌మెంట్ విభాగంలో మీరు కొనుగోలు మేనేజర్. తమ అతిథిగా ఒక ముఖ్యమైన క్రీడా ఈవెంట్‌కు హాజరు కావాలని మీరు ఒక సరఫరాదారు నుంచి ఆహ్వానం అందుకుంటారు. మీ కంపెనీ జారీ చేసిన ఓపెన్ టెండర్ కోసం ప్రతిపాదన సమర్పించిన విక్రేతలలో ఈ సరఫరాదారు కూడా ఒకరు. మరి మీరు ఆ ఆహ్వానాన్ని అంగీకరించాలా?**

లేదు. ఈ సందర్భంలో మీరు ఆహ్వానాన్ని అంగీకరించకూడదు. మీరు కీలక నిర్ణయం తీసుకునే పాత్రలో ఉన్నారు కాబట్టి టెండర్ కోసం, మీరు స్వీకరించే ఏదైనా అసాధారణ ప్రయోజనం ఒక ప్రేరణగా భావించబడుతుంది మీ నిష్పాక్షికతను అది రాజీపడేలా చేస్తుంది.

# మన కస్టమర్లు



'పోరాడాల్సిన ప్రతికూల సమయాల్లో కూడా మేము శ్రేయస్సును ఆస్వాదిస్తూనే ఉన్నాం. సంబంధిత అందరితో మా సంబంధాలు అత్యంత స్నేహపూర్వకంగా ఉంటాయి. మా భాగస్వాములు, వినియోగాదారులతో సూటిగా వ్యవహరించే లక్షణాన్ని మేము కొనసాగిస్తున్నాం.  మా ఉత్పత్తులు అదే అధిక నాణ్యత కలిగి ఉంటాయి కాబట్టి ఖ్యాతి కలిగి అధిక ధరలు వచ్చేలా చేస్తాయి.  ఈ విషయం నేను ఎందుకు చెప్తున్నాను అంటే నిజాయితీ, సూటిగా ఉండే వ్యాపార సిద్ధాంతాలు, వివరాలు సునిశితంగా, జాగ్రత్తగా పరిశీలించడం, అలాగే అనుకూల అవకాశాలు, పరిస్థితులతో ప్రయోజనం పొందగలిగితే అక్కడ విజయానికి ఆస్కారం ఉంటుంది.'

**జంషెట్జీ టాటా**

టాటా గ్రూప్ వ్యవస్థాపకులు

ఛైర్మన్, టాటా సన్స్ (1868-1904)

# E. మన కస్టమర్లు

### ఉత్పత్తులు సేవలు

1. వర్తించే అన్ని ప్రమాణాలకు అనుగుణంగా ప్రపంచ-స్థాయి నాణ్యత కలిగిన ఉత్పత్తులు, సేవలు అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాము.
2. మేము అందించే ఉత్పత్తులు, సేవలు వర్తించే అన్ని చట్టాలకు అనుగుణంగా ఉండటం సహా ఉత్పత్తి ప్యాకేగ్, లేబులింగ్, ఆఫ్టర్ సేల్స్ సర్వీస్ బాధ్యతలకు లోబడి ఉంటాయి.
3. మేము మా ఉత్పత్తులు, సేవలను వాటి సొంత ప్రతిభపై విక్రయిస్తాం తప్ప మా పోటీదారుల ఉత్పత్తులు, సేవల గురించి అసమంజసమైన లేదా తప్పుదారి పట్టించే ప్రకటనలు చేయము.

### ఎగుమతి నియంత్రణలు వాణిజ్య ఆంక్షలు

4. మేము మా వ్యాపారపరంగా అన్ని సంబంధిత ఎగుమతి నియంత్రణలు లేదా వాణిజ్య ఆంక్షలకు కట్టుబడి ఉంటాము.

### సరసమైన పోటీ

5. మేము కార్యకలాపాలు నిర్వహించే ప్రతీ దేశంలోనూ పోటీతత్వంతో కూడిన స్వేచ్ఛ మార్కెట్లు, వాణిజ్యం, పెట్టుబడుల సరళీకరణకు మేము మద్దతు తెలుపుతాం.
6. మార్కెట్ ఆధిపత్యాన్ని దుర్వినియోగం చేయడం, కుమ్మక్కవడం, ఒప్పందాల్లో లో పాల్గొనడం లేదా పోటీదారులతో అనుచితమైన సమాచార మార్పిడి వంటి పోటీ వ్యతిరేక ప్రవర్తనను కలిగి ఉండే ఏ చర్యలోనూ మేము పాల్గొనం.
7. మేము సాధారణ వ్యాపారంలో భాగంగా మాత్రమే మేము పోటీదారుల సమాచారాన్ని సేకరిస్తాము అది కూడా చట్టబద్ధంగా, అనుమతించబడిన మార్గాల ద్వారా దాన్ని పొందుతాము.

### కస్టమర్లతో లావాదేవీలు

8. కస్టమర్లతో మా లావాదేవీలు ప్రొఫెషనల్‌గా, న్యాయంగా పారదర్శకంగా ఉంటాయి.
9. వ్యక్తిగత డేటాకు సంబంధించి మా కస్టమర్ల గోప్యత హక్కును మేము గౌరవిస్తాము. వర్తించే చట్టాలకు అనుగుణంగా మా కస్టమర్ల వ్యక్తిగత డేటాను మేము భద్రపరుస్తాము.

## ప్రశ్నలు & జవాబులు

**మీరు మన కంపెనీ రీజినల్ సేల్స్ మేనేజర్. మీరు ఒక ఇన్‌స్టంట్ మెసేజింగ్ సర్వీసులో ఉండే అనధికారిక గ్రూప్‌లో సభ్యులయ్యారు. అందులో మన పోటీ కంపెనీల రీజినల్ సేల్స్ హెడ్స్ కూడా సభ్యులుగా ఉన్నారు. ఆ గ్రూప్ అడ్మినిస్ట్రేటర్ మార్కెట్ పరిస్థితుల గురించి పరిశ్రమ దృక్కోణం నుండి "ధరల వ్యూహం"పై మేధోమథనం చేసేందుకు వ్యక్తిగతంగా సమావేశానికి రావాలని మిమ్మల్ని విజ్ఞప్తి చేశారు. మీరు ఏం చేయాలి?**

పోటీదారులతో ఏదైనా సమావేశం, ముఖ్యంగా ధరల వ్యూహం గురించి చర్చించడం అంటే అది పోటీ వ్యతిరేక తత్వాన్ని ప్రోత్సహించడం లేదా ధరలు మార్చడానికి జరిగే ప్రయత్నం కావచ్చు. మీరు ఆ ఆహ్వానాన్ని తిరస్కరించాలి, అలాగే ఆ గ్రూప్ నుంచి ఎగ్జిట్ కావాలి. ఈ విషయాన్ని మీరు మీ సూపర్‌వైజర్, మీ లీగల్ డిపార్టుమెంటుకు కూడా తెలియజేయాలి.

**మీరు ఒక సహోద్యోగితో కలిసి కస్టమర్ సమావేశానికి హాజరవుతున్నారు. మీ సహోద్యోగి కంపెనీ సేవల గురించి ఒక అవాస్తవ ప్రకటన చేస్తారు. మీరు ఏం చేయాలి?**

కుదిరితే ఆ సమావేశంలోనే మీ సహోద్యోగి చెప్పిన మాటల్లోని అవాస్తవాలు సరిదిద్దాలి. ఒకవేళ అది సాధ్యం కాకపోతే సమావేశం తర్వాత మీ సహోద్యోగితో ఆ విషయాన్ని లేవనెత్తండి, కస్టమర్‌తో కంపెనీ గురించి చెప్పిన అవాస్తవాన్ని సరిదిద్దుకునేలా చూడండి.

**కస్టమర్ ప్రాజెక్టుపై పని చేస్తున్నప్పుడు, మీకు మీ సహోద్యోగి నుంచి కాల్ వస్తుంది. ఆ కస్టమర్ అకౌంట్‌ను మీ కంటే ముందు అతను నిర్వహించేవారు. ఒక కొత్త ఆర్డరింగ్ సిస్టమ్ రూపొందించేందుకు ఆ కస్టమరుతో తాను పనిచేశానని, ఇప్పుడు అది మరొక కస్టమరుకు లాభదాయకంగా ఉంటుంది కాబట్టి ఆ ప్రాజెక్టు వివరాలు పంపించాలని కోరతాడు. మీరు ఏం చేయాలి?**

కస్టమరు నుంచి నిర్దిష్టమైన ఆమోదం లేకుండా మీరు ఆ సమాచారాన్ని షేర్ చేయకూడదు. సాఫ్ట్‌వేర్ సహా కస్టమరు ఆస్తులను మరొక కస్టమర్ కోసం లేదా ఏదైనా వ్యక్తిగత అవసరాల కోసం ఉపయోగించడానికి మీకు అనుమతి లేదు.

### గుర్తుంచుకోండి....

మన పనుల ప్రమాణాల్లో ప్రతిభ, మన వస్తువులు, సేవల్లో నాణ్యత అన్నది టాటా ముఖ్య విలువలు. ఈ విలువలను స్థిరంగా కొనసాగించడం వల్లే మన బ్రాండుపై కస్టమరు విలువ రూపొంది అది సుస్థిరంగా ఉంటుంది.

**మా సమాజాలు, పర్యావరణం**

# మా సమాజాలు, పర్యావరణం



'ఒక స్వేచ్ఛ సంస్థలో సమాజం అన్నది కేవలం వ్యాపారంలో ఒక భాగస్వామి కాదు, వాస్తవానికి మన మనుగడకు అదే ప్రధాన కారణం'

**జంషెట్జీ టాటా**

టాటా గ్రూప్ వ్యవస్థాపకులు

ఛైర్మన్, టాటా సన్స్ (1868-1904)

## F. మన కమ్యూనిటీలు, పర్యావరణం

### సమాజాలు

1. మేము మంచి కార్పొరేట్ పౌరసత్వానికి కట్టుబడి ఉన్నాము. మేము కార్యకలాపాలు నిర్వహించే సమాజాల్లోని ప్రజల జీవన నాణ్యత మెరుగుపరచడంలో చురుగ్గా సహాయం చేస్తాము.
2. మా వ్యాపార కార్యకలాపాల కారణంగా స్థానిక సమాజాలు, పర్యావరణంపై తలెత్తే ఏదేని ప్రతికూల ప్రభావాన్ని తగ్గించేందుకు మేము అక్కడి సమాజాలు, వాటాదారులతో నిమగ్నమై ఉంటాము.
3. మేము కార్యకలాపాలు నిర్వహించే ప్రాంతాల్లోని సమాజాలకు ప్రయోజనం చేకూర్చే ప్రాజెక్టుల్లో స్వచ్ఛందంగా పాల్గొనేలా మా సిబ్బందిని మేము ప్రోత్సహిస్తాం. అయితే వర్తించే చోట ఈ కోడ్ సూత్రాలు, ప్రత్యేకించి 'ప్రయోజన వివాదం' నిబంధనను అనుసరించాల్సి ఉంటుంది.

### పర్యావరణం

4. మా ఉత్పత్తులు, సేవల ఉత్పత్తి, అమ్మకాల్లో మేము పర్యావరణ సుస్థిరత కోసం కృషి చేస్తాం. వర్తించే అన్ని చట్టాలు, నిబంధనలకు లోబడి ఉంటాము.
5. సహజ వనరుల వృధా వినియోగాన్ని నిరోధించడానికి మేము ప్రయత్నిస్తూ పర్యావరణాన్ని మెరుగుపరచడానికి కట్టుబడి ఉంటాం. ముఖ్యంగా గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారం, నీరు. ఇంధన వినియోగం, వ్యర్థాలు, ప్రమాదకర పదార్థాల నిర్వహణ. మా కార్యకలాపాలలో వాతావరణ మార్పుల ప్రభావాన్ని భర్తీ చేయడానికి మేము ప్రయత్నిస్తాము.

# మన వాల్యూ చైన్ భాగస్వాములు



'ఇతర సంస్థలు చేసిన వస్తువుల్లో కొన్ని అయిన మనం చేసి ఉంటే ఈపాటి మనం ప్రస్తుతం ఉన్నదాని కంటే రెండు రెట్లు పెద్దగా ఉండేవాళ్లం. కాని మనం ఆ పని చేయలేదు. అంతే కాదు, అలా చేయాలని కూడా నేను అనుకోవడం లేదు'

జె.ఆర్.డి. టాటా

ఛైర్మన్, టాటా సన్స్ (1938-1991)

(1960ల్లో, 70ల్లో టాటా గ్రూపు విస్తరణ వేగంపై)

## G. మన విలువ-చైన్ భాగస్వాములు

1. మేము మా సరఫరాదారులు, సేవలందించే వారిని న్యాయంగా, పారదర్శకంగా ఎంపిక చేస్తాము.
2. మనలాంటి విలువలు కలిగిన సరఫరాదారులు, సేవలందించే వారితో పని చేసేందుకు మేము ప్రయత్నిస్తాము. మాలాంటి నైతిక ప్రమాణాలను వారు పాటించాలని మేము ఆశిస్తున్నాము.
3. మా సరఫరాదారులు, సేవలందించేవారు మన కంపెనీ నుండి సక్రమమైన అధీకృత లిఖితపూర్వక అనుమతి పొందిన తర్వాత మాత్రమే మన కంపెనీకి ప్రాతినిధ్యం వహిస్తారు. వారు మా తరపున మాట్లాడేటప్పుడు నియమావళికి కట్టుబడి ఉంటారని, అలాగే వారితో పంచుకున్న సమాచార గోప్యతను పరిరక్షించే విషయంలో ఆ గౌరవాన్ని కాపాడుతారని మేము విశ్వసిస్తున్నాం.
4. మా సరఫరాదారులు లేదా సేవలందించే వారికి ఇచ్చే లేదా వారి నుంచి స్వీకరించే బహుమతులు లేదా ఆతిధ్యం మన కంపెనీ బహుమతులు, ఆతిధ్య విధానానికి అనుగుణంగా ఉండేలా మేము చూస్తాం.
5. థర్డ్ పార్టీ మేధోసంపద, డేటా వినియోగం విషయంలో మేము మా బాధ్యతలను గౌరవిస్తాము.

**ప్రశ్నలు & జవాబులు**

**మీరు మా కంపెనీలో ప్రొక్యూర్‌మెంట్ విధులకు నేతృత్వం వహిస్తున్నారు. మీరు పని చేస్తున్న ప్రాజెక్ట్ కోసం మీకు కఠినమైన బడ్జెట్ పరిమితులు ఉన్నాయి. నిర్ణయించిన ధరలో ప్రాజెక్టు పూర్తయ్యేలా చూసేందుకు మీరు ఈ ప్రాజెక్టుపై అసాధారణమైన డిస్కౌంట్ ఇవ్వాలని సరఫరాదారును కోరతారు. ఆ నష్టాన్ని భవిష్యత్ ఆర్డర్లలో భర్తీ చేస్తానని అంటారు. మీరు నియమావళిని ఉల్లంఘించడం లేదా?**

అవును, మీరు ఉల్లంఘించారు. సరఫరాదారుకు భవిష్యత్తు ప్రయోజనాలు సహా ఏ రూపంలోనైనా ప్రేరేపించడమన్నది ఉత్తమ ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరించే మీ సామర్థ్యాన్ని అది దెబ్బతీస్తుంది కాబట్టి వాటిని దూరం పెట్టాలి

**గుర్తుంచుకోండి...**

మా విలువ చైన్ భాగస్వాములు అంటే మన సరఫరాదారులు, సేవలందించేవారు, పంపిణీదారులు, విక్రయ ప్రతినిధులు, కాంట్రాక్టర్లు, ఛానెల్ భాగస్వాములు, కన్సల్టెంట్లు, మధ్యవర్తులు ఏజెంట్లు, జాయింట్ వెంచర్ భాగస్వాములు, ఇతర వ్యాపార సహచరులు కూడా ఉంటారు.

# మా ఆర్థిక వాటాదారులు



వ్యాపారంలో ప్రతీ విషయంలోనూ, భాగస్వాములుగా నిలిచే అందరితోనూ నైతిక ప్రవర్తన అన్నది పునాది. దానిపైనే టాటా గ్రూప్ నిర్మితమైంది, కార్యకలాపాలు సాగిస్తోంది. గ్రూప్ స్థాపించిన నాటి నుంచి ఇదే విశ్వాసంతో నడుస్తోంది. ఇది మన ప్రతిష్టాత్మకమైన వారసత్వం, మన జీవన విధానం

రతన్ టాటా

చైర్మన్, టాటా సన్స్ (1991-2012)

## H. మా ఆర్థిక వాటాదారులు

1. వాటాదారుల హక్కులు నియంత్రించే చట్టాలు నిబంధనలకు లోబడి వాటాదారుల విలువలు పెంచేందుకు మేము కట్టుబడి ఉన్నాము.
2. మేము మా వ్యాపారానికి సంబంధించిన అంశాలను సమయానుసారంగా మా ఆర్థిక వాటాదారులకు గురించి న్యాయమైన, కచ్చితమైన రీతిలో తెలియజేస్తాము. వర్తించే చట్టాలు, ఒప్పందాల ప్రకారం అటువంటి సమాచారాన్ని బహిర్గతం చేస్తాము.
3. మేము మా కార్యకలాపాలకు సంబంధించి కచ్చితమైన రికార్డులు నిర్వహిస్తాం. వర్తించే చట్టాలు, పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణంగా బహిర్గత ప్రమాణాలకు కట్టుబడి ఉంటాము.

# ప్రభుత్వాలు



నేను చూసిన వ్యాపారం అంటే మీపై ఒక గొప్ప డిమాండ్ మోపుతుంది. దాని ప్రకారం అన్ని సమయాల్లో మీరు నీతి, విలువలు, న్యాయం, నిష్పాక్షికత చట్రాన్ని రూపొందించుకోవడం అవసరం. దీన్ని చేయడం అంతా సులభం కాదు; మీరు దానిని బలవంతంగా మీపై విధించుకోలేరు ఎందుకంటే అది మీలో అంతర్భాగంగా ఉండాలి.

**రతన్ టాటా**

**ఛైర్మన్, టాటా సన్స్ (1991-2012)**

# I. ప్రభుత్వాలు

## రాజకీయ అలీనం

1. మేము కార్యకలాపాలు నిర్వహించే దేశాల్లోని రాజ్యాంగం, పాలన పద్ధతులకు లోబడి నడుచుకుంటాం. ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయడం, లేదా ప్రభుత్వ వ్యవస్థను మార్చడం లేదా తక్కువ చేయడం వంటి పనులకు పాల్పడబోం. ఎన్నికల్లో మేము ఒక నిర్దిష్ట రాజకీయ పార్టీ లేదా అభ్యర్థికి మద్దతు తెలుపం. పరస్పర సహకారం/ఏదేని రాజకీయ సంస్థ లేదా వ్యక్తికి అనుకూలంగా ఉండేలా మా ప్రవర్తన ఉండదు అలాగే ఏదేని నిర్దిష్టమైన రాజకీయ పార్టీ, అభ్యర్థి లేదా ప్రచారానికి మా కంపెనీకి చెందిన నిధులు లేదా ఆస్తులు లేదా ఏవేని వనరులను విరాళంగా అందించము, ఇవ్వము.

   ఎన్నికల ప్రక్రియను శుద్ధి చేసేందుకు భారతదేశంలో ప్రజాస్వామ్య శక్తులకు బలోపేతం చేసేందుకు ఏదైనా ఆర్థిక విరాళం అందించాలని మా బోర్డు ఆఫ్ డైరెక్టర్లు పరిశీలించినట్టు అయితే అట్టి దానిని భారతదేశంలో ప్రగతిశీల ఎన్నికల ట్రస్టు ద్వారా, భారతదేశం వెలుపల అయితే అలాంటి ఇతర పారదర్శక, ధ్రువీకరణ పొందిన వివక్ష రహిత, విచక్షణాధికార సంస్థ ద్వారానే అది అందించడం జరుగుతుంది.

## ప్రభుత్వంతో ఒప్పందాలు

2. సుపరిపాలనను ప్రోత్సహించేందుకు మేము ప్రభుత్వం, నియంత్రణా సంస్థలతో నిర్మాణాత్మక ధోరణిలో వ్యవహరిస్తాం. వారితో మేము జరిపే చర్చలు ఈ నియమావళికి అనుగుణంగా ఉంటాయి.
3. ఏదైనా ప్రభుత్వ సమీక్ష లేదా దర్యాప్తు నిర్ణయాలను ప్రభావితం చేయడం, అడ్డుకోవడం, ఆటంకపరచడం లేదా డేటా లేదా డాక్యుమెంట్ల సమగ్రత లేదా లభ్యతను తప్పుగా ప్రభావితం చేయడం లేదా ప్రభావితం చేయడం వంటివి చేయము.

# మన గ్రూప్ కంపెనీలు



పారిశ్రామిక దార్శనికునిగా జంషెట్జీతో సమానంగా మరోకరు ఉన్నారని నేను అనుకోవడం లేదు. జంషెట్జీని నేను ఆరాధించేందుకు ఇది ఒక్కటే ప్రధాన కారణం కాదు. ఆయన గ్రూపునకు అందించిన విలువల గురించి తపన, శ్రేష్ఠమైన విలువలు కూడా కారణం. టాటా కంపెనీలను కలిపి ఉంచుతున్నది ఏంటని ఎవరైనా నన్ను ప్రశ్నిస్తే,నేను ముందుగా చెప్పేది జంషెట్జీ టాటా నుంచి వారసత్వంగా అందిన ఆదర్శ విలువలు అని చెబుతాను.

జె.ఆర్.డి. టాటా

ఛైర్మన్, టాటా సన్స్ (1938-1991)

# J. మా గ్రూప్ కంపెనీలు

1. వర్తించే చట్టాలు సహా సంబంధిత పోటీ చట్టానికి కట్టుబడి ఉంటూ పరిపాలన విధానాలు, అభ్యాసాలకనుగుణంగా మేము మా గ్రూపు కంపెనీలు సహా జాయింట్ వెంచర్లతో ఎక్కడ అవసరమైతే అక్కడ విజ్ఞానం, భౌతిక వనరులు, మానవ, మేనేజ్‌మెంట్ వనరులు షేర్ చేసుకుంటాం.
2. మా మధ్యన లేదా మా గ్రూప్ కంపెనీల మధ్యన ఏదైనా వివాదం తలెత్తితే మా వ్యాపార ఆసక్తులు, వాటాదారుల విలువకు భంగం కలిగించుకుండా వాటిని సామరస్యంగా పరిష్కరించేందుకు మేము కృషి చేస్తాము.
3. సరైన అనుమతి లేకుండా ఏ థర్డ్ పార్టీ లేదా జాయింట్ వెంచర్ తన ఆసక్తుల కోసం TATA పేరు/బ్రాండ్‌ను ఉపయోగించకుండా ఉండేలా మేము తగిన ప్రక్రియలు కలిగి ఉన్నాం.
4. టాటా సన్స్ ఎప్పటికప్పుడు రూపొందించే విధానాలు, మార్గదర్శకాలను అందిపుచ్చుకునే విషయాన్ని మన డైరెక్టర్ల బోర్డు చేపట్టి వాటిని గ్రూప్ కంపెనీలకు పంపిణీ చేస్తుంది

**ప్రశ్నలు & జవాబులు**

**మీరు మన కంపెనీలో IT ప్రాజెక్ట్ కోసం సంభావ్య విక్రేతలను ఎంపిక చేసే ప్రక్రియలో ఉన్నారు. రెండు కంపెనీలు చివరి షార్ట్‌లిస్టుకు చేరాయి.  అందులో ఒకటి కొత్త స్టార్టప్, పరిమిత రిఫరెన్స్‌లు తక్కువ ధర-కొటేషన్ ఇచ్చింది. మరొకటి ముప్పై సంవత్సరాల అమలు అనుభవం, మంచి రిఫరెన్స్‌లు కలిగిన టాటా కంపెనీ, అయితే ఇది కోట్ చేసిన ధర కొంచెం ఎక్కువ.  దాదాపు అన్ని పారామితులు సమానంగా ఉన్నప్పుడు మీరు దేన్ని ఎంచుకోవాలి?**

నిర్ణయం తీసుకునే విషయంలో ధర నిస్సందేహంగా ఒక ముఖ్యమైన ప్రమాణం. కాని మదింపు చేసేందుకు అదొక్కటే ప్రమాణం కారాదు. మీ ఐటీ భాగస్వామిని నిర్ణయించడానికి మీరు మంచి కస్టమర్ రిఫరెన్స్‌లు, నిరూపితమైన ట్రాక్ రికార్డ్ షేర్డ్ వాల్యూ సిస్టమ్స్ కూడా పరిగణించాల్సి ఉంటుంది.

**మీరు ఒక ప్రాజెక్టు కోసం సంభావ్య విక్రేతలను ఎంచుకునే ప్రక్రియలో ఉన్నారు. ముగ్గురు ఫైనలిస్ట్‌లలో ఒకటి గ్రూప్ కంపెనీ. తుది ప్రతిపాదనలు సమీక్షించడంలో, మీరు ధర, యాజమాన్యం, మొత్తం ఖర్చు ఆధారంగా మూడు ప్రతిపాదనలలో గ్రూప్ కంపెనీకి రెండవ ర్యాంక్ ఇచ్చారు మొదటి ర్యాంక్ ఉన్న విక్రేతను ఎంచుకున్నారు. ఇది సరైన నిర్ణయమేనా?**

అవును. మీరు విక్రేతను ఎంచుకోవాలి, దాని స్వంత ప్రతిభపై మీ కంపెనీ అవసరాలకు అత్యంత సముచితం విక్రేత. అనుబంధం కారణంగా మాత్రమే గ్రూప్ కంపెనీని ఎంచుకోకూడదు.

# ఆందోళనలను తెలియజేయడం

మన నియమావళి, విధానాలు లేదా చట్ట ఉల్లంఘన జరిగినా లేదా జరుగుతుందని తెలిసినా వెంటనే ఆ విషయాన్ని తెలియజేసేందుకు మా ఉద్యోగులు, కస్టమర్లు, సరఫరాదారులు ఇతర వాటాదారులను మేము ప్రోత్సహిస్తాం. మా విలువలు, సిద్ధాంతాలను ప్రతిబింబిచని దుష్ప్రవర్తనతో కూడిన (వాస్తవ లేదా సంభావ్య) ఘటనను కూడా నివేదించేలా మేము ప్రోత్సహిస్తాము.

ఆందోళనలు తెలియజేయడం లేదా ప్రశ్నల కోసం లేదా కేసులు నివేదించడానికి అందుబాటులో ఉన్న మార్గాలు:

- తక్షణ లైన్ మేనేజర్ లేదా మన కంపెనీ మానవ వనరుల విభాగం
- మన కంపెనీ నియమించిన ఎథిక్స్ అధికారులు
- 'కాన్ఫిడెన్షియల్ రిపోర్టింగ్' థర్డ్ పార్టీ ఎథిక్స్ హెల్ప్‌లైన్ (అందుబాటులో ఉంటే)
- మా కంపెనీ 'విజిల్‌బ్లోయర్' విధానంలో పేర్కొన్న ఏదైనా ఇతర రిపోర్టింగ్ ఛానెల్.

సహేతుమైన ఆందోళనలను తెలియజేసిన ఎవరిపైన కూడా ఏ రూపంలోనూ ప్రతీకార చర్యలను మేము సహించం. ఎవరైనా వ్యక్తిని ఎవరైనా లక్ష్యంగా చేసుకుంటే ఆ వ్యక్తిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఆందోళనను లేవనెత్తినందుకు లేదా ఏదైనా కేసు ఫిర్యాదు చేసినందుకు మీరు లేదా మీకు తెలిసిన ఎవరిపైనా అయినా ప్రతీకారం తీసుకుంటున్నారని అనుమానం కలిగితే వెంటనే మీరు మీ లైన్ మేనేజర్, కంపెనీ ఎథిక్స్ కౌన్సెలర్, మానవ వనరుల విభాగం, MD/CEO లేదా గ్రూప్ చీఫ్ ఎథిక్స్ ఆఫీసర్ కార్యాలయాన్ని సంప్రదించండి.

<u>**ప్రశ్నలు & జవాబులు**</u>

**చట్టవిరుద్ధమని నేను భావించే పనులు చేయమని నా సూపర్‌వైజర్ నన్ను అడిగారు. చెప్పినట్లు చేయకపోతే నా ఉద్యోగం పోతుందని నేను భయపడుతున్నాను. నేను దాన్ని చేయాలా?**

లేదు. చట్టాన్ని ఉల్లంఘించడం అన్నది ఎప్పటికీ ఆప్షన్ కాదు. వాస్తవాలు అర్థం చేసుకునేందుకు మీరిద్దరూ మీ సూపర్‌వైజర్‌తో కలిసి చర్చించండి. అక్కడ కూడా సమస్య పరిష్కారం కాకపోతే ఉన్నత స్థాయి సూపర్‌వైజర్, ఎథిక్స్ కౌన్సెలర్, లీగల్ డిపార్ట్‌మెంట్‌ను సంప్రదించండి లేదా అందుబాటులో ఉన్నట్లయితే కంపెనీ రహస్య రిపోర్టింగ్ సిస్టమ్ ద్వారా వాటిని నివేదించండి.

**ఎథిక్స్ కౌన్సెలర్‌కు ఆందోళనను నివేదించినందుకు నా సూపర్‌వైజర్ నాతో అన్యాయంగా వ్యవహరిస్తున్నారని నేను భావిస్తున్నాను. నేనేం చేయాలి?**

ఎవరైనా ఆందోళనలు తెలియజేస్తే చేస్తే వారిపై ప్రతీకారం తీర్చుకోవడమన్నది కోడ్ ఉల్లంఘనే. అందుచేత మీరు ఈ విషయాన్ని మీ సూపర్‌వైజరుకు, థిక్స్ కౌన్సెలర్‌కు లేదా మీ కంపెనీ MD/CEOకి లేదా అందుబాటులో ఉంటే కంపెనీ రహస్య రిపోర్టింగ్ సిస్టమ్ ద్వారా వెంటనే నివేదించాలి.

# జవాబుదారీతనం

నిర్దేశిత మార్గదర్శకాల కంటే కూడా ఈ నియమావళి ఎక్కువ. అధికారిక సమ్మతిని తెలియజెప్పాలనే ఏకైక ఉద్దేశంతో దీని జారీ చేయడమైనది. ఇది మన విలువ వ్యవస్థ, మన ముఖ్య సిద్ధాంతాల పట్ల మన సమిష్టి నిబద్ధతను చాటిచెప్తుంది.

ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా మన ద్వారా ఉపాధి పొందుతున్న ప్రతి వ్యక్తి అతని/ఆమె ప్రవర్తనకు జవాబుదారీగా ఉండాలని ఆశిస్తున్నాం. వారి ఈ కోడ్‌ను ఉల్లంఘించినట్టుగా ఉంటే వారి ఉద్యోగ నిబంధనలు, సంబంధిత కంపెనీ విధానాలకు అనుగుణంగా వారిపై చర్య ఉంటుంది.

ఈ నియమావళిని తూ.చ తప్పకుండా పాటించినట్టు అయితే అది మన ఉద్యోగులు, మన కోసం పనిచేస్తున్నవారిలో నిలిచిపోతుంది. ఇది మన వాటాదారుల పట్ల మనకున్న సమిష్టి బాధ్యతను, పరస్పర నిబద్ధతను తెలియజేస్తుంది.

---

## మాట్లాడండి…

ఈ నియమావళిలో పొందుపరిచిన సూత్రాలకు అనుగుణంగా మీరు తీసుకోబోయే చర్య ఉందా లేదా అనే సందేహం కలిగినప్పుడు, మిమ్మల్ని మీరు అడగండి:

- అది ప్రత్యక్షంగా కాని పరోక్షంగా అది ఎవరికైనా ప్రమాదం కలిగిస్తుందా లేదా గాయపరుస్తుందా?
- అది మన విధానాలు, ప్రక్రియలకు భిన్నంగా, అక్రమం/చట్టవ్యతిరేకంగా ఉందా?
- దాన్ని నా మనస్సాక్షి తిరస్కరిస్తోందా? అది నా వ్యక్తిగత విలువలకు భంగకరంగా ఉందా?
- ఆ కథనం మీడియాలో వస్తే నాకు అసౌకర్యంగా ఉంటుందా? అది నా కంపెనీ, జీవిత భాగస్వామి, భాగస్వామి, తల్లిదండ్రులు, పిల్లల పరువు తీస్తుందా?
- అది తప్పు పని అనిపిస్తోందా?

ఈ ప్రశ్నల్లో వేటికైనా సమాధానం అవును అయితే, వెంటనే ఆ పని ఆపేసి మీ రిపోర్టింగ్ మేనేజర్, ఎథిక్స్ కౌన్సిలర్, హెచ్ ఆర్ విభాగాన్ని, లీగల్ డిపార్టుమెంటును లేదా సీనియర్ మేనేజ్‌మెంట్ టీమ్‌లో ఎవరినైనా సంప్రదించండి, నిర్ణయం తీసుకోవడంలో వారు మీకు సాయపడతారు.

గందరగోళంలో ఉన్నప్పుడు: ఆగండి, ఆలోచించండి, బాధ్యతగా వ్యవహరించండి.

# నోట్

కంపెనీ దృక్పథం లేదా వాటాదారుల దృక్పథం నుంచి వారి బాధ్యతల కోణంలో ఈ కోడ్ అంచనాలకు సంబంధించి సమగ్రమైన పూర్తి వివరణ అందించదు.

వర్తించే అన్ని చట్టాలు, గ్రూపు స్థాయి సూచనలు, విధానాలు, కంపెనీ-స్థాయి విధానాలు, ప్రక్రియలు, పని నియమాలను తెలుసుకొని ఉండటం మన ఉద్యోగుల నిరంతర బాధ్యత. కోడ్ అర్థాలకు సంబంధించి ఏదైనా మార్గదర్శకత్వం కోసం, మనం మా కంపెనీ ఎథిక్స్ కౌన్సెలర్ నుంచి లేదా గ్రూప్ చీఫ్ ఎథిక్స్ ఆఫీసర్ నుంచి సహకారాన్ని పొందవచ్చు.

అన్ని జాయింట్ వెంచర్‌లు టాటా కోడ్ ఆఫ్ కండక్ట్ (టీసీఓసీ) లేదా TCOC లోని అన్ని అంశాలు చేర్చుతూ తగిన ప్రవర్తనా నియమావళి రూపొందించేలా ప్రోత్సహించడం జరుగుతుంది.

టాటా ప్రవర్తనా నియమావళి జూలై 29, 2015 నుంచి అమలులోకి వచ్చింది. గతంలో ఉన్న అన్ని వెర్షన్లు, వాటికి సంబంధించిన అన్ని పత్రాలు రద్దవుతాయి.

కోడ్‌పై ఏదైనా సందేహం లేదా వివరణ కోసం, దయచేసి గ్రూప్ చీఫ్ ఎథిక్స్ ఆఫీసర్ కార్యాలయాన్ని ఈమెయిల్‌లో సంప్రదించండి: ethicsoffice@tata.com

TATA

# టాటా ప్రవర్తనా నియమావళి – 2015

టాటా ప్రవర్తనా నియమావళి నేను అందుకున్నానని నేను తెలియజేస్తున్నాను.

టాటా ప్రవర్తనా నియమావళిని నేను చదివాను, టాటా ఉద్యోగిగా నేను అందులో పేర్కొన్న మార్గదర్శకాలను అనుసరించాలని, అందులో విఫలమైతే నా ఉద్యోగ నిబంధనలు, సంబంధిత కంపెనీ విధానాలకు అనుగుణంగా నా పై క్రమశిక్షణా చర్యలు ఉంటాయని నేను అంగీకరిస్తున్నాను.

టాటా ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన లేదా సంభావ్య ఉల్లంఘనకు సంబంధించిన నాకు ఏమైనా ఉంటే, అలాంటి వాటిని నివేదించేందుకు నాకు నా కంపెనీల అందుకు తగిన వేదికలు ఉన్నాయని నేను అర్థం చేసుకున్నాను. అవసరమైనప్పుడు ఆ వేదికలు ఉపయోగించుకొని మనం కలిగి ఉండాల్సిన ఉన్నత నైతిక ప్రమాణాలు పాటించడంలో నా వంతు పాత్రను నేను పోషిస్తాను.

సంతకం: ________________

తేదీ : ________________

పేరు : ______________________________________________________________

డిపార్టుమెంటు: ______________________________________________________________

అడ్రస్: ______________________________________________________________

______________________________________________________________

______________________________________________________________

(దయ చేసి ఈ డిక్లరేషన్‌ను మీరు మీ కంపెనీ ఎథిక్స్ కౌన్సిలర్ లేదా హ్యూమన్ రిసోర్సెస్ డిపార్టుమెంటుకు సమర్పించండి)

# నోట్స్

# నోట్స్



TATA

For further information on the Code please contact:
The Ethics Office,
Tata Sons Ltd.,
Bombay House,
24, Homi Mody Street,
Mumbai – 400001, India.
Email: ethicsoffice@tata.com